# నిన్ను నిన్నుగా ప్రేమించు!

— కె. బి. కృష్ణ

దాంపత్యం లో సెక్స్ అనేది అనునిత్యం మనిషి చేసే పనులలో ఒక భాగం. ఒక రకంగా చెప్పాలంటే అది ఒక అవసరం. భార్యా భర్త, ఆ కార్యక్రమం తమ ఇద్దరి సుఖానికి సంబంధించినదని భావించి, ఆ అవసరం వచ్చినప్పుడు ఒకరిలో ఒకరు మమేకమై ఆ ప్రకృతి ప్రసాదించిన అమర సుఖాన్ని పొందాలి. మనిషి ఆకలితో వున్నప్పుడు పంచభక్ష్య పరమాన్నాలు దొరికితే ఎంత ఆబగా తింటాడో అలా అనుభవించాలి. కాని భార్యలో గాని, భర్తలో గాని ఈ సుఖం అంటే విముఖత గాని, చిరాకు గాని వుంటే ఆ దాంపత్య జీవిత పరిస్థితి వర్ణనాతీతం.



రాత్రి పదయింది.

గోపాలం అప్పుడే బెడ్ రూమ్‌లోకి ఎంటరయ్యాడు. మంచి మూడ్‌లో వున్నాడు. భార్య అటు తిరిగి పడుకుని వుండడాన్ని గమనించి 'ఆ!ఏదో నిద్ర నటిస్తోందిలే!' అనుకున్నాడు. విదేశీ పరిమళాన్ని స్ప్రే చేసుకున్నాడు. చిన్నగా భార్య పక్కన చేరి 'నీ దొంగ నిద్ర నాకు తెలుసులే!' అన్నట్టు ఆమెను ఇటువైపు తిప్పుకోవడానికి యత్నించాడు. ఊహు! ఉలుకూ – పలుకూ లేదు. ఉస్సూరుమన్నాడు. భార్యా భర్తలు పక్కమీద '69' పొజిషన్‌లో వుండాలంటారు. కాని వాళ్ళు '96' పొజిషన్‌లో వున్నారు. గోపాలానికి పెళ్ళయినప్పటి నుంచి, భార్య ఇంటి పనులన్నీ చక్కబెట్టుకుని, వంటింట్లో నుంచి పడక గదికి రాగానే బిగియారా కౌగలించుకుని, ముద్దులాడి వీలైతే రోజూ మదన సామ్రాజ్యంలో విహరించాలని ఆశ, ఆరాటం. అతని భార్య వాణి మాత్రం దానికి వ్యతిరేకం. బెడ్‌రూమ్ లోకి రావడం ఆలస్యం..మీద చేయి వేస్తే చాలు–

"పిల్లలు పెద్దవాళ్ళయ్యారు. పెళ్ళికి ఎదిగారు. వాళ్ళ ఎదురుగుండా పిచ్చి వేషాలెయ్యకండి!"

"అది కాదే! మనం వేరే బెడ్‌రూమ్‌లో వున్నాం కదా! వాళ్ళు చూడరు కదా! మరి నీకేమిటి అభ్యంతరం?

"ఛీ! మీకు ఎప్పుడూ ఇదే! కుక్కలూ, పందులూ చేసుకునే పని లాగా ఎప్పుడూ ఇదే పనేనా? మనిషి జీవితానికి ఇంకో పరమార్థం లేదా?"

"వాణీ! నీకెన్ని సార్లు చెప్పాను? మనం ఆకలి తీరడానికి అన్నం ఎలా తింటామో, స్త్రీ పురుషుల జీవితంలో ఇది కూడా ఒక ఆకలే. ఆకలేసినప్పుడు భోజనం లేదా ఏదో ఆహార పదార్థం తిని ఆకలిని చల్లార్చుకోవాలి. అంతే కాని ఆ ఆకలిని అణచుకుంటే ఆరోగ్యం పాడైపోతుంది."

"చాల్లెడి ఏదో చెబుతారు సోది. అయినా ఇలాంటి విషయాలు చెప్పడానికి మీకు అసహ్యం అనిపించడం లేదూ! ఇంట్లో వయసున్న పిల్లలను పెట్టుకుని, భార్యతో బెడ్‌రూమ్‌లో కులకాలనిపించడం! మీకు సిగ్గుగా లేదూ!"

గోపాలానికి సహనం నశించిపోతున్నా భార్యను కన్విన్స్ చేసి ఈ విషయంలో తప్పు లేదని నిరూపించాలని తాపత్రయం.

"వాణీ! మనిషి దాంపత్య జీవితంలో ప్రవేశించాక మూడు దశలున్నాయి. మొదటి దశ: యవ్వనంలో వున్న భార్యా భర్తలు. అప్పుడు వాళ్ళ మనసులు పూర్తిగా శృంగార భావనలతో నిండి వుంటాయి. పగలు, రాత్రీ అనే ఆలోచన కూడా లేకుండా, ఎవరైనా చూస్తారేమో, ఏమనుకుంటారోననే ఇంగిత జ్ఞానం లేకుండా శృంగార సామ్రాజ్యంలో విహరిస్తారు వారు. తరువాత దశలో పిల్లలు పుట్టేస్తారు. భార్య తన ప్రేమానురాగాలు పూర్తిగా తన పిల్లలకే అర్పిస్తుంది. భర్తను కొన్ని సమయాల్లో అశ్రద్ధ కూడా చేయవలసి వస్తుంది. ఈ దశలో పిల్లలు పెరిగి పెద్దవాళ్ళవ్వటం. పెద్దవాళ్ళయి జీవితంలో మంచి స్థాయికి స్థిరపడడానికి చదువులు పూర్తయిపోతాయి. ఈ పరిణామంలో భార్యా భర్తలకు శృంగారం అనేది ఎప్పుడో, ఏదో ఒక సమయంలో వాళ్ళకు తెలియకుండా జరిగిపోతుంది. మనిషి జీవితంలో ముఖ్యమైన దశ మూడో దశ. పిల్లలు పెద్దవాళ్ళవుతారు. పెళ్ళిళ్ళు చేయాలి. ఇంట్లో పని తగ్గుతుంది. పిల్లలు స్వతంత్రంగా ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటూ వుంటారు. అప్పుడు మొదటి దశలో లాగా భార్యని భర్త, భర్తని భార్య నిశితంగా చూసుకుంటూ, పెళ్ళి నాటి కొత్తలో తమ సంసార జీవితాన్ని గుర్తు చేసుకుంటూ వుంటారు. ఈ ప్రక్రియలో భర్త అప్పుడప్పుడు 'నువ్వు పెళ్ళయిన కొత్తలో ఎలా వున్నావో ఇప్పుడూ అలాగే వున్నావోయ్!'అంటాడు. ఇప్పుడు భార్యా భర్తలకు ఒకరి అవసరం ఒకరికి, ఒకరి మీద మరొకరు ఆధారపడి వుండిపోవడం జరుగుతుంటుంది. కాని – ఈ దశలో భర్త గాని, భార్య గాని ఇద్దరిలో ఎవరైనా నిరాదరణకు గురయ్యారనుకో! అంతే సంసారం నరకప్రాయంగా వుంటుంది, నీకు అర్థమైందా వాణీ–" గోపాలం చెప్పుకుంటూ పోతున్నాడు.

అర్థమైంది, తన ప్రసంగం వ్యర్థమైంది. వాణి అటు తిరిగి హాయిగా నవ్వుగా గురక పెడుతూ నిద్రపోయింది. ఒక గంట సేపు అటు, ఇటూ తిరిగి నిద్ర పట్టక నరక యాతన అనుభవించి ఒక 'ట్రాంక్విలైజరు' వేసుకుని నిద్రపోయాడు గోపాలం.

*** *** ***

'సామాన్యంగా నూటికి తొంభై మంది దంపతులు సుఖంగా సంసార జీవితాన్ని గడపరు. ఇది ఘంటాపథంగా చెప్పవచ్చు. కాని సర్వే చేస్తే అందరూ తమది అనుకూల దాంపత్యమనీ, ఒకరినొకరు వదిలి వుండలేమనీ చెబుతుంటారు. మరి కొంతమందైతే మరీ ఓవర్‌గా వెళ్ళిపోయి, "మేము లవ్ మేరేజ్ చేసుకున్నాం" అని కోతలు కోస్తుంటారు. ఒకిదే! ప్రేమించి పెళ్ళి చేసుకోవడం ఘనకార్యంగా, అరేంజ్‌డ్ మ్యారేజీలు చేసుకున్న వాళ్ళంతా ఒట్టి చవటలని అభిప్రాయపడుతుంటారు. నిజానికి అలా గప్పాలు కొట్టుకునే వాళ్ళలో ఎక్కువ మందివి అరేంజ్‌డ్ మ్యారేజీనే. నిజం చెప్పాలంటే ఈ టైపు దంపతులనేవాళ్ళు గొప్ప నటులు. వీరికి ఏ అవార్డు ఇవ్వాలి నటనలో?'

*** *** ***

తెల్లవారింది. తెల్లవారకుండా ఎలా వుంటుంది?

ఒక రోజు – పిల్లలు కాలేజీకి వెళ్ళిపోయారు. వాణి బాత్‌రూమ్ లోకి వెడుతోంది. పెళ్ళయిన కొత్తలో కన్నా వాణి ఇప్పుడు ఎంతో అందంగా, ఎక్కడ వుండాల్సిన అవయవాలు అక్కడ వున్నట్టు పుష్టిగా తయారై ఎంతో సెక్సీగా వుంది.

దగ్గరగా వెళ్ళి గోపాలం ఆమెను వెనుకనుంచి బిగియారా కౌగిలించుకున్నాడు.

"ఛీ! దగ్గరికి రాకండి. నాకు పని వుంది".

"పనిదేముంది? నేను ఆఫీసుకు వెళ్ళాక చేసుకోవచ్చు. కాసేపు నా దగ్గర కూర్చో.'ఆ పని' వద్దులే. సరదాగా కూర్చో" అని మీద చేయి వేశాడు గోపాలం.

"మీకు ఎన్నో సార్లు చెప్పాను. నాకు చిరాకు. ఇలాంటి వెధవ పనులు చేయకండి. పిల్లలెదిగాక ఇలాంటివి మర్చిపోవాలి".

"అలా అంటే ఎలాగమ్మా! నేనేమైపోవాలి? పగలు ముట్టుకోనివ్వవు! రాత్రిళ్ళు దగ్గరికి రానియ్యవు!!".

"అలాంటి దాన్నే పెళ్ళి చేసుకోవాల్సింది. రౌడీ ముండని చేసుకుని వుంటే ఎప్పుడూ కౌగిలిలోనే కరిగిపోతూ వుండేది. నేను సంసార పక్ష స్త్రీని".

అయిపోయింది. గోపాలానికి హృదయంలో శృంగార భావనలు పోయి, అగ్ని కీలలు లేచాయి.

## అక్షయ్‌కుమార్ చిరాకు

తన కెరీర్ మొదట్లో పత్రికల వాళ్ళ దృష్టిలో పడాలని నానా తంటాలు పడిన అక్షయ్ కుమార్ ఇప్పుడు మాత్రం పత్రికల వాళ్ళంటేనే చిరుబురులాడు తున్నాడు. ఎప్పుడూ ఎవరో ఒక హీరోయిన్‌ని తనకి అంటగట్టి పిచ్చి పిచ్చి రాతలు రాసే ముందుగా అవన్నీ చదివి ఎన్నో ఆశలతో నా జీవితంలో అడుగు పెట్ట బోతున్న శిల్పాశెట్టి ఎంతగా బాధ పడిపోతుందో ఎవరూ పట్టించుకోరేం అంటున్నాడు.



'అయితే, తను జీవిత గమనాన్ని మార్చుకోవలసిన సమయం దగ్గర పడింది. స్త్రీని చూడకుండా వుంటే పోలా. ఏదో ఒక విషయం ఆలోచిస్తూ వీలైతే దైవధ్యానం చేసుకుని జీవితాన్ని మార్చుకోవడానికి ప్రయత్నించాలి'.

అయితే –

ప్రవాహానికి ఎదురీదడం ఎంత కష్టమో–

ప్రకృతిని అడ్డగించడం ఎంత కష్టమో–

సూర్యోదయం ఆపడం ఎంత కష్టమో–

పడక మీద అర్ధాంగి వుంటే నిగ్రహించుకోవడమూ అంతే కష్టం.

రాత్రి అయ్యేసరికి భార్య పక్కలో పడుకునే సరికి గోపాలం మనసు కోతిలా చంచలం అయిపోతోంది. పగటి శపథాలు రాత్రికి పట్టు సడలుతున్నాయి. 'ఛీ!'కొట్టినా మళ్ళీ మళ్ళీ దగ్గరకు వచ్చే 'కుక్క'లా అయిపోతోంది అతని పరిస్థితి రాత్రిళ్ళు.

భార్య పక్కలో వుంది.

"ఏమోయ్" అంటూ మీద చేయి వేశాడు.

"ఛీ నాకు చాలా విసుగ్గా వుంది. ఈరోజు నుంచి నామీద చేయి వేయకండి. అక్కడా, ఇక్కడా, ఎక్కడ పడితే అక్కడ చేయి వేయకండి! నాకసలే కంపరం!" అంటూ చేయి విసిరికొట్టింది. గోపాలానికి గుండెల్లో బరిశెలతో



## షరాన్ స్టోన్ వైరాగ్యం

'బేసిక్ ఇన్‌స్టింక్ట్' సినిమా ద్వారా ప్రపంచం అంతా తెలిసిన హాలీవుడ్ సెక్స్ సింబల్ షరాన్ స్టోన్ గురించి ఈ మధ్య ప్రపంచ వ్యాప్తంగా పత్రికలన్నింటిలో ప్రముఖంగా రాశారు. కారణం ఏమిటయ్యా అంటే ఈ వయ్యారి భామ సడెన్‌గా బౌద్ధ మతాన్ని స్వీకరించి తన జీవితాన్ని ఆ పరమాత్మకే అంకితం చేస్తానని ప్రకటించడమే.

పొడిచినట్టు అయ్యింది. కళ్ళు రక్తం చిమ్మినట్టు ఎర్రగా వున్నాయి .

"వాణీ! నువ్వు నేను ఎప్పుడూ అడిగే ఈ అవసరం శాశ్వతంగా లేకపోయినా వుండగలవా?"

"ఏం? ఏమయిపోతుంది? చచ్చిపోతామా! వెధవ పని! జంతువుల్లాగా!!–"

"అవునులే! పెళ్ళయినప్పటి నుంచీ, ఎప్పుడూ నేనే సిగ్గు లేకుండా నీ దగ్గరకు రావడమే గాని, ఒక్కరోజైనా నువ్వు, నీకై నా దగ్గరకు చేరావా! తప్పంతా నాది. నేను పంది, కుక్క కన్నా హీనం. నాకు ఇంకే ధ్యాస వుండదు".

"చెప్పానుగా నేను ఇంతకు ముందే! మీరు పెళ్ళి చేసుకునేటప్పుడు అలాంటి దాన్ని చేసుకుంటే బావుండేది"

ఆ రాత్రి గోపాలం ఒక మాత్ర వేసుకునే బదులు, రెండు వేసుకున్నాడు నిద్ర పట్టడానికి.

ఇది జరిగాక వారం రోజుల నుంచి గోపాలం ఆఫీసు నుంచి లేటుగా వస్తున్నాడు. వాణిని చిలిపి పనులతో విసిగించడం లాంటివి చేయడం లేదు.

'హమ్మయ్య పీడ విరగడైంది. ఈయన మదం అణిగింది అనుకుని వుంటుంది. "ఎందుకు లేటుగా వస్తున్నారు? ఎందుకు అలా వుంటున్నారు?"అని కూడా అడగ లేదు.

అతను వచ్చేసరికి హాయిగా భోజనం చేసి నిద్రపోతుంది వాణి.

ఒక రోజు పని మనిషి కంగారు కంగారుగా వచ్చి వాణితో "అమ్మ గారూ! అయ్య గారు ఆయనాపీసులో భర్త పోయిన ఒకామెకు అలవాటుపడిపోయారు. నేను ఆ ఇంట్లో కూడా పని చేస్తావున్నాను. రోజూ ఆపీసు నుంచి తిన్నగా ఆవిడింటికి వెళ్ళి రాత్రి దాకా అక్కడే వుంటున్నారు. మొదటి రోజు ఎందుకో వచ్చేరనుకున్నాను..... కానీ మీ ఉప్పు తింటన్నాను. చెప్పకూడదనే అనుకున్నాను. కానీ ఆగలేక ఇక చెప్పా. ఏమనుకోకండమ్మా!" అంది.

వాణి ఆగ్రహంతో రగలడంలేదు కానీ ఆలోచనలో పడింది.

ఏ స్త్రీ అయినా సరే! సామాన్యంగా ఏ వస్తువునూ భాగం పంచుకోవడం ఇష్టపడదు. అంతా తనకే కావాలి. అందులోనూ భర్తతో బెడ్ పంచుకోవడానికి, ఇంకో స్త్రీ ప్రవేశం ఆమె సుతారమూ ఒప్పుకోదు.

జీవితంలో అపురూపమైన వస్తువు చేతిలో వున్నా దాని విలువ తెలియదు. దాన్ని ఎవరైనా కావాలని అడిగినా, ఎత్తుకుపోయినా, లేదా కనపడకపోయినా దాని విలువ పెరిగిపోతుంది.

భర్త నిద్ర లేచాడు. కాఫీ ఇస్తూ "మీ ఆఫీసులో కుమారి ఇంటికి రోజూ వెళ్తున్నారట ఎందుకూ?"

"అది అడగడానికి నీకు అర్హత లేదు",

"భార్యగా నాకు వుంది".

"నువ్వు భార్యవి కావు. పనిమనిషి లాంటి దానివి.



## ఎవరైనా ఒకటే

తమ కున్న క్రేజ్‌ని బట్టి సినిమా తారలు నకొండ మీద కోతిని కూడా రూపాయి ఖర్చు లేకుండా పొందుతుంటారు. కానీ అమెరికాలో మడొన్నా ఓ డిపార్ట్‌మెంటల్ స్టోర్ నుంచి 50 గ్రీటింగ్ కార్డులు కొని తన ఫొటోలు అతికించి ఇమ్మంటే, అలా ఇవ్వాలంటే ఇంకో 50 డాలర్లు ఎక్కువ పే చేయాల్సి ఉంటుందనే సరికి చిర్రెత్తిన మడొన్నా అక్కడే జిగురు సీసా కోసి తానే ఓపిగ్గా కూచుని అతికించి పారేసిందట.

ఇంట్లో పని చేయడానికి, వంట చేసి పెట్టడానికి, బలవంతంగా శృంగారంలో పాల్గొనడానికి నెలకింత అని ఇచ్చి పని మనిషిని పెట్టుకోవచ్చును. దాని కోసం జీవితాంతం పోషించే భార్య అవసరం లేదు. ఏనాడైనా ప్రేమగా, అభిమానంగా, నన్ను దగ్గరకు తీసుకున్నావా? బాగా ఆలోచించు! నా అమితమైన ప్రేమానురాగాలను, కోరికను చులకనగా అర్థం చేసుకుని ఛీ కొడుతూ వస్తున్నావు. నీకు జవాబు ఇచ్చే గడువు దాటి పోయింది".

వాణికి మాట్లాడే అవకాశం లేదు.

"శాశ్వతంగా శృంగారానికి దూరమై వుండడానికి నువ్వు అంగీకరించావు. నాకు ఈ వయసులో శృంగారమే కాదు. ప్రేమానురాగాలతో కూడిన ఆలంబన కూడా కావాలి. నచ్చిన వస్తువు ఎక్కడ దొరికితే అక్కడికి వెళ్ళాలి తప్పదు! నీకు, పిల్లలకూ ఎలాంటి లోటూ చేయను. నువ్వు హాయిగా, నీమీద ఎవరూ చేయి వేసుకోకుండా చిరాకు లేకుండా, హాయిగా నిద్ర పోవచ్చును, బీ హేపీ!" అంటూ కాఫీ తాగి బాత్‌రూమ్‌లోకి వెళ్ళిపోయాడు గోపాలం. కసిరినా, తిట్టినా, కాదనినా, ఛీ అన్నా సరే ఎప్పుడూ 'అది' కావాలనే ఆయన 'కుక్క'లా పడి వుంటాడనుకుంది తను. కాని.....